# అప్పడింకథ



పూర్వము అప్పడని ఒక్కడుండెను. ఇద్దరు ఉన్డుటకు వీలులేకనే వక్కడు వున్డెను. వానికి డబ్బుగల స్నేహితుడూ గలడు. అందువల్ల డబ్బులేదు. అందువల్ల స్నేహితుడు అప్పడికి మొహమాటంచే ప్రతిదినమూ ఒక వరహా బదులు ఇచ్చుచుండెను. ఇట్లుండగా ఒక దినమున అప్పడు ఇట్లాలోచించెను; వీడు నాకు రోజురోజా వడ్డీ వరహా ఇస్తూ వున్నాడుగదా, వక్కసారే వంద ఎందుకు అడగరాదూ. వీడు ఇవ్వరాదూ. ఇట్లా యోచించి అట్లా అప్పడు మిత్రుడుని ఒకరోజున వక్కసారిగా వంద వరహాలు అడిగేను. వాడు వెంటనే నా వద్ద అంత డబ్బులేదుగదా ఏమి చేయుదునూ అని యోచించి ఓరీ అప్పడూ నావద్దలేదు అని చెప్పివేసెను. మొహమాటము పోయింది గావున మరునాడు కూడా ఒక వరహా యివ్వలేదూ.... అని కథ ముగించాడు చీమల సింహాద్రి ఆయాసపడుతూ.

## బాతు పరిహసించుట

ఆ దారినపోతున్న బాతు సుబ్బన్నకి దూరంగా ఆగి బక బక నవ్వి ఈ సింహాద్రిగారు మన కథలనే మనుష్యుల మీద అల్లి తమాషాగా చెబుతున్నారు అని తమాషాగా నవ్వి, నాగలక్ష్మి బుస్సుమనేసరికి తుర్రున పారిపోయింది.

* * *